
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 15, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

## ఏసీబీ వలలో ఔట్‌సోర్సింగ్ సర్వేయర్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయం పైన నల్గొండ ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. సరంపేట గ్రామానికి చెందిన ఓ రైతు భూమి సర్వే విషయమై ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సర్వేయర్ రవి నాయక్ నీ కోరగా 15000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేయగా ఆ రైతు నల్గొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయంలో 12000 లంచం తీసుకుంటూ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు రెండు బృందాలుగా విడిపోయి మర్రిగూడ కార్యాలయంలో ఒకటి, మరొక బృందం మిర్యాలగూడలో సర్వేయర్ ఇంటి వద్ద తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడులలో నల్గొండ అవినీతి నిరోధక శాఖ డిఎస్పి జగదీష్ చందర్, సిఐలు వెంకట్రావు, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ల కుటుంబ సభ్యులు రక్తదానం చేయడం శుభపరిణామం

### – కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఆర్గానిక్ అవయవ దాన సందర్భంగా రక్తదాన శిబిరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సూపరిండెంట్ ఎం.రాజా రావు, డిసిహెచ్ఓ చిన్ననాయక్ ఆద్వర్యం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా ఆర్గాన్ అవయవదానం చేయడం వల్ల ఎంతోమంది సరియైన సమయానికి అవయవాలు దొరకక ఎన్నో లక్షల మంది మరణిస్తున్నారు. ఈ యొక్క అవయవ దానం రక్త దానం చేయడం వల్ల ఎంతో మందికి ప్రాణదానం చేసిన వారం అవుతాం రక్తదానంను ఈ యొక్క ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సూపరిండెంట్ రాజారావు డిసిహెచ్ఓ చిన్ననాయక్ ఈ కార్యక్రమాన్నికి నన్ను పిలిచి నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే డాక్టర్లు వారి కుటుంబాలు మెడికల్ సిబ్బంది పారామెడికల్ నర్సులు రక్తదానం చేయడం చాలా సంతోషం వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మన దగ్గర బ్లడ్ బ్యాంకులో రక్తం చాలా తక్కువగా ఉంది త్వరలోనే మరొక పెద్ద ఎత్తున మెగా క్యాంప్ ఏర్పాటు చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరి చేత రక్తదానం చేపిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం చేస్తే చనిపోయిన తర్వాత కూడా ఒకరికి ప్రాణం పోసిన వారు అవుతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎడ్ల అనిల్, కిరణ్, స్వరాజ్యకుమారి, నర్సింగ్ సూపరిండెంట్ కెఎన్.రాజకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత నెల 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గ్రామాలలో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గత నెల 26 న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణానికి తీసుకోవాల్సిన విస్తీర్ణం, చెల్లింపులు, వాడవలసిన సాంకేతిక అంశాలపై తెలియజేశారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదని, అంతేకాక ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా బిల్లులు ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. వివిధ దశలలో చెల్లింపుల విధానాన్ని, అయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామాగ్రి,ఇతర సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై వివరించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్, ఆర్డిఓ, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి

వివరాలు 8లో

## స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం పుబ్బ నక్షత్రం పురస్కరించుకొని శ్రీ ఆండాల్ అమ్మవారి నవకలశ పంచామృత అభిషేకం అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.



# తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలి

**- ఉడుగు శ్రీనివాస్ గౌడ్**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : న్యాయవాదులకు, న్యాయమూర్తులకు భద్రత కోసం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు పరచాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ఐదవ జిల్లా అదనపు న్యాయమూర్తి పై నిందితుడు దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ దాడికి నిరసనగా బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ పిలుపు మేరకు శుక్రవారం చౌటుప్పల్ న్యాయవాదులు విధులు బహిష్కరించి దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులకు న్యాయమూర్తులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి పడమటి మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, బిక్షపతి తడక మోహన్,పాల రమేష్, ఎండి ఖయ్యూమ్ పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని వారి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన వారిని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గానికి చెందిన చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె ఎన్నిక పట్ల సహకరించిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# 47వ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ



మునగాల, మేజర్‌న్యూస్ : ఈనెల 26వ తారీకున మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర శ్రీ గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి మూల వారి కళ్యాణం మహెూత్సవములు 24వ తేదీ సోమవారం నుండి 28 శుక్రవారం వరకు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో 47వ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రికను శుక్రవారం ఆవిష్కరించడం జరిగిందని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ కమిటీ తెలిపారు. 27వ తారీకు గురువారం అన్న ప్రసాద వితరణ జరుగునని ఈ శుభ కార్యమును పెద్ద ఎత్తున భక్తులు వచ్చి విజయవంతం చేయగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధానార్చకులు బాణాల లక్ష్మణ చార్యులు, దేవాలయ అధ్యక్షుడు వీరాచారి, అనంతోజు సుభాష్ చంద్రబోస్, కాశీ నాగార్జున చారి, వేలాది వెంకటప్ప చారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ముత్యాల శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ**

# మాల మహానాడు నేతలు బ్లాక్ రిబ్బన్‌లతో నిరసన



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ అది పూర్తిగా రాజ్యాంగం వ్యతిరేకం అని శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మునుగోడు మాలమహానాడు నాయకులు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపి అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఎస్సి వర్గీకరణకు సంబంధించిన శమిమ్ అక్తర్ రిపోర్ట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మాల మాదిగలు కలిసి రాజ్యాధికారం దిశలో ముందుకు పోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముచ్చపోతుల శ్రీకాంత్, బెల్లపు బాల శివ రాజు, బోల్లు సైదులు, పిట్టల శ్రావణ్, దాసరి సాయి కుమార్, ముచ్చపోతుల శ్రావణ్, గోలి భాను, బెల్లపు ప్రసాద్, గాలి జీవన్, ఈద లింగస్వామి, బెల్లపు నవీన్‌లు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుని కలిసిన నాయకులు



మోత్కూర్, మేజర్ న్యూస్ : బిజెపి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఊట్కూరు అశోక్‌ను శుక్రవారం మోత్కూర్ మండల బిజెపి నాయకులు కలిసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ జెల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు

**బిజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య**

**ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు దుబ్బ జెల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల జానయ్య అన్నారు. గురువారం రాత్రి అకాల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం బిజెపి మండల పార్టీ నాయకులతో కలిసి దుబ్బ జెల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యం కల్పించారు. తమ వంతుగా పార్టీ తరుకున కుటుంబ సభ్యులకు రూ.10,000/-ల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక ముని కుమార్,జిల్లా కార్యదర్శి బొడి అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బొలుగురి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి మాజీద్, జిల్లా కార్మిక విభాగం నాయకులు చింత శివరామకృష్ణ, పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్**



మునుగోడు, మేజర్ న్యూస్ : అక్రమ అరెస్టులకు భయపడేది లేదనీ బిఆర్ఎస్ పార్టీ మును గోడు మండల ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్ అన్నారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మరియు జెడ్పిటిసి అన్నెపర్తి శేఖర్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమంగా అరెస్టు చేసి బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అరెస్టులు కొత్తేమి కాదన్నారు. ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం దృష్టి సారించి నెరవేర్చాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ ఆదేశానుసారం గ్రామస్థాయి నుండి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఎన్ని ఇబ్బందులు, నిర్బంధాలు చేసిన ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. ప్రభుత్వం వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకుడిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన రైతు వంగూరు అంజయ్య యాదవ్ కి చెందిన కాడి ఎద్దు శుక్రవారం చీకటి మామిడి రోడ్డులో జాలు వాగు వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ వెంకన్న వెళ్లి పంచనామా నిర్వహించినారు. కాడి ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతూ ప్రభుత్వం అదుకోవాలని వేడుకున్నారు. మృతి చెందిన ఎద్దు విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

### విలేఖరి మల్లారెడ్డికి

# టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా పరామర్శ



గుండాల, మేజర్‌న్యూస్ : గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, విలేఖరి అట్ల మల్లారెడ్డి తండ్రి అట్ల సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం మల్లారెడ్డి స్వగృహానికి వెళ్లి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. జర్నలిస్ట్ మల్లారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్, ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, కోశాధికారి చిలుకూరి మోహన్, సభ్యులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### పడిదల రవికుమార్ మాదిగ




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : 30 సంవత్సరాలుగా పోరాడుతున్న మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని ఎమ్మార్పీఎస్ (తెలంగాణ) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ, దక్షిణ జిల్లా అధ్యక్షులు చింత బాబు మాదిగలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర నాయకుల చిత్రపటాలకు శుక్రవారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఆరుగురు జడ్జీలు తీర్పునివ్వగా మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అమలు చేశాడన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని గుర్తు చేశారు. మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు వచ్చాయని ఏ లో ఉన్న ఒక శాతం కలిపి మొత్తం 10శాతం రిజర్వేషన్ వచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, దుబ్బ రమేష్ మాదిగ, బాణాల అబ్రహం మాదిగ, కందుకూరి నాగేశ్వర్‌రావు మాదిగ, ఈదయ్య మాదిగ, బుర్రి రవీందర్, హుస్సేన్ మాదిగ, దుబ్బ శ్యామ్, దుబ్బ సామేలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో అమరజవాన్‌ల త్యాగం మరువలేనిది

### ఎస్సై వాసా ప్రవీణ్‌కుమార్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని సూర్యాపేట పట్టణ ఎస్సై వాసా ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీరజవాన్ల సంస్మరణార్థం కొవ్వొత్తులతో నిర్వహించిన శాంతి ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం కల్నల్ సంతోష్‌బాబు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము కాశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకరదాడికి తెగబడ్డారని అన్నారు. ఈ ఘటనలో 40 మంది జవాన్లు అమరులయ్యారని అన్నారు. వీరమరణం పొందిన అమరజవాన్ల సేవలను దేశప్రజలు ఎన్నటికి మరువరన్నారు. ఈ కార్యక్రమంలో సిఏపిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ జెపి యాదయ్య, జనరల్ సెక్రటరీ పి చంద్రయ్య, మాజీ సైనికులు సిహెచ్ జయరాజ్, షేక్ అబ్దుల్ ఖాదర్, ఏ. నాగయ్య, ఏఎస్సై వి ముత్తయ్య, కె.వీరస్వామి, కె జానయ్య, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, ఇమ్మడి సోమయ్య, డి.నాగులు, వాసవి యూత్‌క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ, యామా సంతోష్, పబ్బతి వేణుమాధవ్, బిక్కుమల్ల కృష్ణ, గుమ్మడవెల్లి శ్యామ్, మైలవరపు సతీష్, శ్రీరంగం రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు

### ఆర్ఎం జాన్‌రెడ్డి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఈనెల 16న తెల్లవారు జామున ప్రారంభమై ఈనెల 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు.




లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. సూర్యాపేట నుండి జాతర వరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు. జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని తెలిపారు.

# ఘనంగా రాజరాజేశ్వరి దేవి కళ్యాణ మహోత్సవం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని భక్తాంజనేయ రాజరాజేశ్వరి దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటీసీటీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పంజాల జైహింద్ గౌడ్,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,పింగల్ అన్నసేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బెండె ప్రవీన్,రొడ్డ శ్రీనివాస్,మంగ లింగేష్,గోరుకంటి నరేష్,నారగొని మహేష్,కాసుల సత్యనారాయణ గౌడ్,మంగ అశోక్,పంజాల లాలయ్య గౌడ్,నెల్లుట్ల సుధాకర్,శ్రీనివాస్,పేరబోయిన బస్వరాజ్ యాదవ్,కొత్తపల్లి సందీప్,గోరుకంటి భాస్కర్,యువజన నాయకులు ఉప్పలాంచి శ్రీకాంత్,సోమ శివకుమార్,గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 16 నుండి 18 వరకు శ్రీ లింగమంతుల గంగాదేవి జాతర



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఈ నెల 16 నుండి 18 వరకు శ్రీ లింగమంతుల గంగమ్మ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ జాతర కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు శుక్రవారం తెలిపారు. ఈ నెల 16న ఆదివారం జాతర ప్రారంభమవుతుందని,అదే రోజు సాయంత్రం గ్రామం నుండి ఆయుధాలు,బోనాల గంపలతో ఊరేగింపులగా గట్టు మీదకు చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు ,17న బోనాలు సమర్పించుట, 18న చంద్రపట్నం వేయుట,గాపుపట్టు కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. జాతర సందర్భంగా క్రీడలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. స్వామివారి జాతరలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపక పాత్రులు కావాలని ఆలయ జాతర కమిటీ సభ్యులు కోరారు.

**ఎస్ఎస్‌సి మెమో పోయినది**

మంచికంటి శ్రీనివాసులు తండ్రి పురుషోత్తం గ్రామం రామడుగు మండలం అనుముల జిల్లా నల్లగొండ అను నాయొక్క ఒరిజినల్ ఎస్ఎస్‌సి మెమో (రిజిస్టర్ నెం.1143734) పోయినది దొరికిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9441022541, 8008955980.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రాజపేట, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాజపేట మండలం కుర్రారం జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జి.కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. కృషి,పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి విద్యార్థులకు సూచించారు. విద్యాశాఖ మంత్రిగా గడ్డం రేవతి, కలెక్టర్ గా ఎర్రగుంట అంజలి,ఎమ్మెల్యేగా వల్లూరి వైష్ణవి, ఆర్జెడీగా అభినవ్, డీఈవోగా సౌమ్య, ఎంఈఓగా ప్రసన్న, ప్రధానోపాధ్యాయులుగా పాండవుల శృతి బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని,



క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని చిన్నకొండూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది శిరీష అన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే,ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్‌గా జి.వరలక్ష్మి,జిల్లా విద్యాశాఖ అధికారిగా జి.వరుణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా దత్తాత్రే య, మండల తహసిల్దార్‌గా సిహెచ్ చైత్ర, ఎడ్యుకేషన్ మినిస్టర్ ఎం మనోజ్, ప్రధానోపాధ్యాయులుగా జి.సౌమ్య, వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎ.క్రాంతి, కె.విజయలక్ష్మి, భాస్కర్, గౌస్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర భద్రత పరిశీలించిన జిల్లా సెక్యూరిటీ సిబ్బంది

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన దురాజుపల్లి శ్రీలింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు భద్రత చర్యలు చేపట్టింది. జాతర జరుగుతున్న ప్రాంతంలో, దేవస్థానం గట్టుపై, ఎగ్జిబిషన్, దుకాణాల ఏర్పాటు ప్రాంతాలలో పోలీసు సెక్యూరిటి సిబ్బంది భద్రత చర్యలను చేపట్టారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సెక్యూరిటి సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు దర్శనం చేసుకోనున్నారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకునేలా పోలీసు చర్యలు తీసుకున్నారు.



# సేవాలాల్ జయంతి వేడుకకు గిరిజన సోదరులంతా కదిలి రండి

## గిరిజన నాయకులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 19న సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించు సేవాలాల్ జయంతి వేడుకకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన గిరిజనులందరూ హాజరై జయప్రదం చేయాలని గిరిజన నాయకులు కోరినారు. తుంగతుర్తి నియోజకవర్గ గిరిజన సంఘ నాయకులు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో సంతుసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ముఖ్యంగా గిరిజనులు గూంద్రులు ఎస్టీలు వారి ఆరాధ్య దేవత అయిన సంతు సేవాలాల్ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతిని గిరిజనులు వారి కుల దైవమైన సేవాలాల్‌ను పూజించుకొని వారి కష్టాలను తీర్చాలని మొక్కులు తీర్చుకుంటూ పండుగ వాతావరణాన్ని జరుపు కుంటున్నారు. శ్రీ సంతు సేవాలాల్ తన పుట్టుక తోనే సేవాగుణం కలిగినవాడని అతని అడుగుజాడలో నడవాలని గిరిజనులు పిలుపునిచ్చారు. బంజారా సోదరులంతా ఒక కమిటీగా బంజారా అధ్యక్షులుగా ఆంగోత్ సోమల నాయక్‌ను ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా కాలు నాయక్ రాజారాం ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ నాయక్ బానోత్ శ్రీనునాయక్, కోశాధికారిగా లాకావత్ నరసింహ నాయక్. గౌరవ అధ్యక్షులు ధారావత్ జమ్లాల్ లాక్కోవత్ వెంకన్న గుగులోత్ కాల్ రామ్ గూగుల్ హీరో జి గూగుల్ శ్రీను తుంగతుర్తి నియోజకవర్గం గిరిజన సోదరులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు బయ్య మధు పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన రేసు వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో, నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ నాయక్, మాజీ జడ్పిటిసి నర్సింగ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు,మాజీ ఎంపీటీసీలు గాడిదల రజిత లింగరాజు, ఏర్పుల నరేష్, బత్తుల విజయ్,యూత్ నాయకులు కనకటి మహేష్, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,శీలం మహేష్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రయోగాత్మక పాఠశాల మార్కుల జాబితాల పరిశీలన



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు మండల పరిధిలోని లింగంపల్లి, మిర్యాల, పెదనెమిల, ఎర్రపహాడ్ గ్రామాలలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ప్రయోగాత్మక పాఠవాల మార్కుల జాబితాలను, రికార్డులను అంతర్గత మార్కుల పరిశీలనాధికారి గోపగాని సోమయ్య బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే పదవ తరగతి అంతర్గత మార్కుల మూల్యాం కనం చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఆయా అంశాలలో చూపిన నైపుణ్యం ఆధారంగానే మార్కుల నమోదు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం అధికారులు రామలింగారెడ్డి, శ్రీనివాస్, రామ్ కుమార్ రెడ్డి, బిక్షం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మతిన్, సౌమ్య, నవ్య, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటి

## నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కృష్ణనాయక్ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల కమిటీని శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్నుకున్నారు. కాగా మండల పరిధిలోని బక్క హేమ్లాతండ గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణనాయక్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. తుంగతుర్తి మండల కేంద్రలో జరిగే జయంతి ఉత్సవాలకు నియోజకవర్గంలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. తన నియామకానికి సహకరించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కృష్ణ నాయక్‌కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిరిజన నేతలు అభినందనలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యేకి జాతర ఆహ్వాన పత్రిక అందచేత

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 16 నుండి 18వ వరకు మండల పరిధిలోని అమరవరం గ్రామంలో జర గనున్న శ్రీ లింగమంతుల గంగమ్మ జాతరలో భాగంగా దేవాలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని శుక్రవారం హుజూర్‌నగర్‌లో మర్యాదపూర్వకంగా కలసి జాతర ఆహ్వాన పత్రికను అంద చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నారపరెడ్డి, నిర్వహణ కమిటీ, యాదవ సంఘం చైర్మన్ మద్దుల కృష్ణ యాదవ్, వైస్ చైర్మన్ పిన్నెబోయిన రమేష్‌యాదవ్, కోశాధికారి కలకుంట్ల నాగరాజు,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి

# వర్కాల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ చౌటుప్పల మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. వారిని నాయకులందరూ కలిసి వ శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య, పురపాలక అధ్యక్షులు సుంకరి జంగయ్య, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ఆ పార్టీ నాయకులు గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందా చారి, యాట వెంకటేశం, తడక కోటేశ్వర్, సిలివేరు రాజు, చిన్నం కృష్ణ,బోదుల గణేష్, తూర్పింటి శ్రీను నాయకులు పాల్గొన్నారు.

# క్షయ రహిత తెలంగాణే లక్ష్యంగా నిర్ధారణ శిబిరం

- డాక్టర్ వినయ్ కుమార్ వైద్యాధికారి



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరి పై దృష్టి క్షయ రహిత తెలంగాణ లక్ష్యంగా అనే నినాదంతో మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన,క్షయ శివిర్ శిబిరాన్ని రేపాల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ సందర్శించి వారు మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఎడతెరపి లేని దగ్గు, జ్వరం, ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్టయితే టిబి కేసులుగా అనుమానించి పరీక్షలో చేయించు కోవాలని ఒక వేళ నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మిలించవచ్చునని తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, 60 సంవత్సరాల పైబడిన వారు, స్ట్రీట్ వెండర్స్, గతంలో టిబి మందులు వాడిన వారు, ఫ్యాక్టరీలో పనిచేవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందినీ సూచించారు. ఈ వంద రోజుల నిక్షయ శివర్ కార్యక్రమం భాగంగా జరుగుతుం దన్నారు. ప్రారంభ దశలో గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఆరు నెలలు పాటు మందులు వాడితే టిబి జబ్బు పూర్తిగా నయం అవుతుంది కావున సకాలంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. ఈ శిబిరంలో 44 మంది వద్ద నుండి తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది 44 మందికి ఎక్రేస్ పరీక్షలు నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి బి.భాస్కర్ రాజు, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వైష్ణవి, సుభాషిని సైదులు, ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, టిబినోడల్ పర్సన్ రామకృష్ణ, ఎన్‌సిడి నోడల్ పర్సన్ లింగయ్య ఏఎన్‌ఎంలు సుచరిత, పావని, లలిత, మయూరి కలమ్మ ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుబ్బ జెల్లయ్య అనారోగ్య కారణంగా గురువారం రాత్రి మరణించినారు. విషయం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు శుక్రవారం ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనో ధైర్యం కల్పించారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలనే సంకల్పంతో తన వంతుగా రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, బొడ్డు యాదయ్య, బొల్లం వెంకన్న యాదవ్, చిలువేరు సుదర్శన్, ముచ్చపోతుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు పందుల సంపత్ కుమార్, పోలే వెంకన్న, దుబ్బ గోపాల్, దుబ్బ వెంకన్న, పందుల నరసింహ, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న పొదుపు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చేనేత జౌళి శాఖ జిల్లా సహాయ అభివృద్ధి అధికారి సత్యనారాయణ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : అర్హులైన చేనేత కార్మికులందరు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో చేనేత పొదుపు (త్రిఫ్ట్) పథకం దరఖాస్తులను చేనేత కార్మికుల నుండి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మగ్గం నేస్తూ చేనేత వృత్తిపై అదారపడి జీవిస్తున్న చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న పొదుపు త్రిఫ్ట్ పథకం ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్మికుడు తన వేతనంలో ప్రతి నెల రూ1200లు, అనుబంద కార్మికులు రూ.600ల చొప్పున బ్యాంకులో జమచేస్తే ప్రభుత్వం రెండింతలు జమచేస్తుందని, రెండు సంవత్సరాల తరువాత తీసుకునే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడు ఈ పథకంలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, కార్మికులు చింతకింది సోమరాజు, లక్ష్మి, నల్ల యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షక బటులు వేసిన రక్షణ కంచ

ఎస్ఐ సతీష్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా-నాగార్జునసాగర్ నుండి వస్తున్న పెద్ద కాలువ నీళ్లు వదిలినప్పుడు. కాలువ నీళ్ళు కింద రైతులకు నీళ్ల ప్రతి చుక్క బొట్టు అన్ని ప్రాంతాలకు చేరుకోవాలని సిమెంటుతో నున్నగా చేయడం జరిగినది. అందుకు కాల్వలో పడ్డ పశువులు స్నానానికి వెళ్లి జారిపడి మనుషులు ఎంతోమంది చనిపోవడం జరుగుతున్నది. మరణాలను అరికట్టటానికి హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి. ఐడి పార్టీ శ్రావణ్ బృందం. పోలీస్ సిబ్బంది హాలియా బ్రిడ్జి వద్ద పెద్దపెద్ద నీళ్లలో తేలి ఆడే ప్లాస్టిక్ తాళ్లు అవతల నుండి యువతల వరకు నాలుగు లైన్లు వేయడం జరిగినది. ప్రమాదవశాత్తు నీళ్లలో పడ్డ కూడా తాళ్లు పట్టుకొని వెళ్ళవచ్చును ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఏర్పాటు చేసిన పోలీసులకు కృతజ్ఞతలు చెప్పుతూ ప్రజలు చాలా సంతోషపడుతున్నారు.

# గాంధీభవన్‌లో ప్రమాణ స్వీకార మహెూత్సవం

సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో



హాలియా, మేజర్‌న్యూస్ : గాంధీభవన్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవముకి నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి గాంధీభవన్‌లో మహెూత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ, కమతం జగదీశ్వర్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి, హరినాయక్, ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి, గుండెబోయిన వేణు గౌడ్, బొమ్మ సాయి, రేపాకుల సాయికుమార్, షరీఫుద్దీన్, గణేష్ నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

దామరచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని ఇర్కిగూడెం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం గ్రామపెద్దల సమక్షంలో ఆలయ కమిటీ పాట ద్వారా నూతన ఎన్నిక జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్‌గా ఆర్‌కె నాయుడు, వైస్ చైర్మన్‌గా యాదాల గోవిందు, కమిటీ సభ్యులుగా మువ్వ బొల్లయ్య, దండగల వెంకయ్య, పిన్నం శ్రీనివాసరావు, వేముల లక్ష్మమ్మ, పద్మం సైదయ్య, బయ్య మహేష్, గోపు కోటేశ్వర రావు, కోల నరసింహారావు, కమతం రామ్మూర్తి, బుర్ర కిరణ్‌లు ఎన్నికయ్యారు.

# చేనేత వస్త్రాలు దరిద్దాం - నేతన్నలకు పని కల్పిద్దాం

**● మగువల మనసుకు నచ్చే చీరలు - నూతన ఫ్యాషన్లతో కూడిన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ● ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ - హ్యాండీక్రాఫ్ట్ మేళాలో అందుబాటులో ● సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్ అండ్ సేల్**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక మందికి ఉపాది కల్పిస్తున్న చేనేత పరిశ్రమ రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. మారుతున్న సమాజానికి అనుగుణంగా కొత్త కొత్త ఫ్యాషన్లు వస్తున్నా కూడా చీరకు ఆదరణ ఏనాటికి తగ్గదు అందుకు కారణం నేతన్న కళా తృష్ణ. మగువల మనసుకు నచ్చేలా, వినియోగదారులు మెచ్చేలా వివిధ రకాల డిజైన్లు, రంగులతో దేశంలోని ప్రాముఖ్యత గల ప్రాంతాలలో నేతన్నలు తమ కళా నైపుణ్యంతో తయారు చేసిన చేనేత వస్త్రాలు, సరికొత్త డిజైన్లతో కూడిన నాణ్యమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ( ఎగ్జిబిషన్ కమ్ సేల్ ) లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. మణికొండ షిర్డి సాయినగర్ కాలనీలోని సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులు సందడి చేస్తున్నారు. కాలనీల వాసులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకు ఇష్టమైన చేనేత వస్త్రాలతో పాటు హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను కొనుగోలు చేస్తు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు మరెన్నో అందమైన బొమ్మలు, వస్తువులు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

# వైదేహినగర్‌లో పేలిన గ్యాస్ సిలిండర్

**● ఇంట్లో చెలరేగిన మంటలు ● మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది ● ఘటనా స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ● బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కోరిన కార్పొరేటర్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం పక్కన ఉన్న సాయి శంకర్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో వచ్చిన సిబ్బంది మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు అంటుకోవడంతో సిలిండర్ పేలి మంటలు ఎగిసి పడ్డాయన్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. సమాచారం అందగానే వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బందికి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆందోళన వద్దు!.. అక్కంపల్లి ఘటనపై జలమండలి వివరణ

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నల్గొండ జిల్లాలోని పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను వేసినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. ఈ ఉదయం రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించారు. ప్రాథమికంగా ఎలాంటి అవశేషాలు గుర్తించలేదని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. వచ్చే వారం రోజుల పాటు.. ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012) ప్రమాణాల్ని పాటిస్తూ.. శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.



# ఉచితంగా 4వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు దరఖాస్తులకు ఆహ్వానం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మరియు సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ సంయక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా 4 వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ వెల్లడించారు. యువత ఫోటోగ్రఫీ నేర్చుకొని, ఉపాధికోసం వృత్తిగా స్వీకరించడానికి ఉత్సాహంగా ఉన్నట్లయితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించే ఈ ఆరు నెలల ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృత్తిగా స్వీకరించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ఈ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ మరియు గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్గా ఎదిగి, వృత్తిగా స్వీకరించేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గత మూడు బ్యాచ్ లలో దాదావు 800 మంది కి పైగా యువత విజయవంతంగా ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫాషన్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, అధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్ లలో కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ 4 వ బ్యాచ్ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు 15 మార్చ్, 2025 వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభమౌతాయని, ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని,ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునే వారు ఇక్కడ ఇచ్చిన లింక్ ద్వారా చేసుకోవచ్చునున్ . ://./-/ ఆఖరు తేదీ 25 ఫిబ్రవరి, 2025 అని ఎం.సి.శేఖర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ప్రజా ప్రతినిధుల అండతో పోలీసుల నిర్లక్ష్య ధోరణిపై ముచ్చపోతుల వెంకన్న కుటుంబం ఆవేదన




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన రైతు ముచ్చపోతుల వెంకన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా లేనందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించి తనపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు.

**రైతు ఆరోపణలు.....** వెంకన్న పేర్కొన్న వివరాల ప్రకారం, తాటికల్ గ్రామంలో తనకు సంబంధించిన 34 గుంటల భూమి పిడీస్ బియ్యం అక్రమ రవాణాలో పాలుపంచుకున్న నోముల రామలింగయ్యకు పట్టా చేయనందుకు తన భార్య ముచ్చపోతుల సరిత ఇంటిపై దాడి జరిగినట్లు తెలిపారు. ఈ దాడికి బాధ్యత వహించాల్సిన వ్యక్తులు స్థానిక ఎం.ఎల్.ఏ వేముల వీరేశం అనుచరులు అని ఆరోపించారు.

దాడికి సంబంధించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పట్టించుకోలేదని, అయితే తప్పుడు ఫిర్యాదుతో తనను జైలుకు పంపించారని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తన భూమి వద్ద ఎం.ఎల్.ఏ అనుచరుడు అయిన గాదగొని కొండయ్య మూడు సార్లు స్టార్టర్లు, ఫీజులు, వైర్లు దొంగిలించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

తన భార్యతో కలిసి పోలీస్ అధికారులను పలు మార్లు కలిసి న్యాయం కోరినా, తమపై జరిగే దాడులు ఆగడం లేదని వెంకన్న తెలిపారు. ఇప్పటికైనా న్యాయం జరగకపోతే, తన కుటుంబంతో కలిసి హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 20 వ తేదీన ధర్నా నిర్వహిస్తానని హెచ్చరించారు.

**పోలీసుల స్పందన...** ఈ ఘటనపై స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, తమపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. ఇరు వర్గాలపై ఇప్పటికే మూడు, మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ వివాదం పూర్తిగా కుటుంబ పరమైన వ్యవహారం అని పేర్కొన్నారు. చట్టబద్ధంగా తాము విధులు నిర్వహిస్తున్నామని అయన మీడియాకు వివరణ ఇచ్చారు.

# ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా

## మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు

### 56వ ఉరుసు, 40వ అన్నదానం

### 22వ తేదీ ఓం శ్రీ మక్కా మహేశ్వర స్వామి కొండపైన కళ్యాణం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు అని దర్గా నిర్వాహకులు, దర్గా ముత్తావలి. మహమ్మద్.చాంద్ పాషా, దర్గా కమిటీ చైర్మన్ కె.వి.రమేష్ రాజు అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి ఉరుసు 56వదని, అదేవిధంగా వేలాదిమందికి 40వ అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 21వ తేదీ శుక్రవారం జనాబ్ ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా ఇంటి నుండి గంధం ఊరేగించుకుంటూ వచ్చి ఉదయం ఐదు గంటలకు దర్గా వరకు వస్తుందని వారు తెలిపారు అనంతరము ప్రత్యేక ప్రార్ధనలు చేస్తామని ఆయన తెలిపారు. 21వ తేదీ శుక్రవారం, 22 శనివారం, 23వ తేదీ ఆదివారం 3 రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. శనివారం, ఆదివారం వేలాది మంది భక్తులు వస్తారని వారికి అన్ని వసతులు, సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఇటు ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే. బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, పలువురు ప్రముఖులను, వివిధ పార్టీల నాయకులను కలిసి ఆహ్వానించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా కొండపైన ఓం శ్రీ గిరి మక్క మహేశ్వర స్వామి ఉత్సవాలు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు కూడా తెలిపారు. 22వ వార్షికోత్సవం సందర్భంగా 22వ తేదీ శనివారం ఓం శ్రీ మక్క మహేశ్వర స్వాములవారికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దర్గా కమిటీ సభ్యులు ముత్తావలి. మహమ్మద్ పాషా, చైర్మన్ కె.వి..రమేష్ రాజు, కమిటీ సభ్యులు సయ్యద్ పాష, యూసుఫ్ పాషా, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః నేరే డుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దాసారం గ్రామంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి, క్లబ్ జోన్‌చైర్మన్ చల్లా ప్రభాకరెడ్డి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు ఉపాధి కల్పన కోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు మంచి నైపుణ్యాన్ని పొందితే ఉపాధి కల్పన దొరుకుతుందన్నారు. ఈ శిక్షణా క్లబ్ జోన్ మాజీ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి ఒక కుట్టు మిషన్‌కు శిక్షణా కేంద్రానికి ఉచితంగా అందచేశారు. ఈ శిక్షణా కేంద్రం మూడు నెలలపాటు నడుస్తుం దన్నారు. గ్రామానికి చెందిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుండ్రెడ్డి సైదిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, ఉప్పాల లక్ష్మారెడ్డి,శిక్షకురాలు రెహనాసుల్తానా, కల్పన, ప్రవళిక, రమ్య పాల్గొన్నారు.




# శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలో గత 45 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పాఠ కులకు అసౌకర్యంగా ఉన్నందున వెంటనే నూతన గ్రంథాలయ భవనం నిర్మించాలని సామాజిక కార్యకర్త, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ విద్యాలయాల తరువాత నిరుద్యోగులకు,పాఠకులకు దేవాలయంగా ఉన్న గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపయోగ కరంగా లేకపోవడంతో పాలకవీడు, నేరేడుచర్ల మండల యువత మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లోని గ్రంథాలయాలకు వెళ్లి చదువు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను తీర్చేందుకు గత ప్రభుత్వం నూతన గ్రంథాలయ భవన నిర్మాణం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసి నేటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టలేదన్నారు. దీంతో అసౌకర్యంగా ఉన్న ఇండ్లలో చదువుకోలేక గ్రంథాలయాలలో చదువుకోవాలనుకున్న నిరుద్యోగ యువతకు ఉపయోగపడక పోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందన్నారు. వెంటనే గ్రంథాలయ భవన నిర్మాణం చేటప్టి నిరుద్యోగ యువతకు,పాఠకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కాసాని నాగరాజు, నవీన్,మన్సూర్, వంశీ,నవ్య పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య జాతర





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఈనెల 12 నుండి 17 వరకు జరగనున్న జాతర కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల బోనాల సమర్పణ భారీ ప్రబండ్లతో ఊరేగింపు గ్రామ పురవీధులలో అంగరంగ వైభవంగా కోలాటాలు, డిజె డ్యాన్సలు, భాజా భజంత్రీలు, భజనల మధ్య ఊరేగింపు దేవాలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఈనెల 13 మధ్యాహ్నం ఒంటి గంటకు లక్ష్మితిరుపతమ్మ గోపయ్య స్వాముల బోనాలు ఊరేగింపుతో ప్రారంభమైన జాతర 17న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడుతుందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్‌పై నిర్వహింపడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి గుర్రం అమృతారెడ్డి, తంగిళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదె ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశగాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలమంచయ్య, బిజిగ గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్, చేరాల బ్రహ్మచారి, గోపి, పందుల నాగరాజు, దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్రగోపయ్య, పూజారి గోపయ్య, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు సూచనలతో సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నీలిమ మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దనీ, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056కి సమాచారం ఇవ్వాలన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటిఎం పిన్ నంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింక్‌లను క్లిక్ చేయవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించ వద్దని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, షీ టీమ్స్ ఏఎస్సై సాలయ్య, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ యాత్ర బృందానికి స్వాగతం పలికిన లయన్స్‌క్లబ్



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః గిన్నిస్ బుక్ రికార్డు కోసం దేశవ్యాప్తంగా 10,550 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేయడానికి వారణాసి నుండి తమ యాత్రను ప్రారంభించి 2600 కిలోమీటర్ల దూరం ప్రయాణించి తెలంగాణ రాష్ట్రములోని సూర్యాపేటకు శుక్రవారం చేరుకున్న స్కేటర్ సోనుచౌరాసియా బృందానికి సూర్యాపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ఆర్‌సి పెండెం చంద్రశేఖర్, రాచకొండ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్కేటర్ సోనుచౌరాసియా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కేటింగ్ చేస్తూ ఆరోగ్య భారత్ సందేశాన్ని అందజేస్తూ పర్యటన చేయాలనే ఆశయంతో జనవరి 20న యుపిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీలో తమ యాత్రను ప్రారంభించినట్లు వివరించారు. ప్రతిరోజు 140 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేస్తూ ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, జార్కండ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా 2600 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేస్తూ శుక్రవారం సూర్యాపేటకు చేరుకున్నట్లు తెలిపారు. సూర్యాపేటలో స్వాగతం పలికిన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తమ యాత్రను హైదరాబాద్, అదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా మీదుగా మే 12న కాశీకి చేరుకోనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గుండా లక్ష్మయ్య, ముద్ద సుధాకర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పర్వతం శ్రీధర్, మహేశ్వరం రవిచంద్ర, భువనగిరి సృజన్, స్కేటింగ్ యాత్రా బృందం సభ్యులు రాజేష్ డోంగ్రా గురూజీ, సచిన్ రొహిల్లా మేనేజర్, సాక్షి ధాత్రి కెమెరామెన్, అమిత్ మిశ్రా సోషల్‌మీడియా, కార్తీక్ చౌరాసియా తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా తాను పదవి విరమణ చేసిన నాటి నుంచి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పని చేశానని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల రాకతో చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలలు దివాలా తీశాయని ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేయడంతో పాటు విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలకు కృషి చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న బిల్లులు, ఖాళీగా ఉన్న పోస్టులు, ప్రమోషన్లు వంటి విద్యారంగ సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో సూరం ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామి, పందిరి నాగిరెడ్డి, చిన్ని, గంగాధర్, నరేష్, ఎస్ఎస్ రావు, ప్రసాద్, విజయ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు అశ్రునివాళి

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్

హాలియా, మేజర్‌న్యూస్ : జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా పాకిస్తాన్ ఉగ్ర సంస్థ సరికిన దాడిలో అమరులైన భారతదేశ వీర జవాన్లకు 40 మంది చనిపోవడం భారతదేశ ప్రజల్ని దుర్భాంతికి గురి చేసిందని ఈరోజును దేశ ప్రజలందరూ బ్లాక్ డేగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణ కేంద్రంలోని గాంధీ బొమ్మ విగ్రహం ముందు అమరవీరులకు టిఆర్జిఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14 నా జమ్మూ కాశ్మీర్ లోనే పుల్వామా లో సి ఆర్ పి ఎఫ్ కాన్వాయ్ పై ఇస్లామిస్ట్ టెర్రరిస్ట్ గ్రూప్ జైస్ ఏ మహమ్మద్ పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ నుంచి ఆదిల్ అహమద్ దార్ అనే నేరస్థుడు సిఆర్పిఎఫ్ కాన్వాయ్ పై ఆత్మహుతి వాము దాడి చేసి 40 మంది భారత వీర జవాన్లను చనిపోయారని అన్నారు. ప్రపంచ దేశాల అధినేతలందరూ కలిసి పాకిస్తాన్ టెర్రరిస్టు ఉగ్రవాద సంస్థలను నిర్మూలించాలని అన్నారు. మన దేశానికి ప్లాంటేగా అందరు పాటించి వీర జవాన్లకు నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్‌నాయక్, ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్, ఉద్యోగ సంఘం నాయకులు రమావత్ రవి నాయక్, నియోజకవర్గ నాయకులు ప్రదీప్ నాయక్ రాంబాబు నాయక్ సభావట్ శివ నాయక్ కుర్ర ముని నాయక్, లావుడియా రాజేష్, మెగావత్ దేవేందర్, జటావత్ నిమ్మ ధరావత్ బద్రి తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## - వైభవంగా చక్రస్నానం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న సీతా రామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభ వంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాల్గవ రోజు చక్రపెరుమాళ్ల చక్రస్నాన ఘట్టం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని చక్ర పెరుమాళ్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేసి పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయనికి మేళతాళాలతో తీసుకుని వచ్చి ఆలయంలో అష్టదిక్పాలకులకు బలి ప్రసాదాన్ని అందించారు. గట్టు మీద ఉన్నే ఆలయ కోనేరులో స్వామివారు చక్రస్నానం మాచరిస్తున్న సమయంలో భక్తుల హర్షధ్వనాలు మార్మోగాయి. కళ్యాణోత్సవం సందర్భంగా గట్టుమీద కళావేదికపై సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారు పాడిన పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. సీనియర్ కళాకారులు భద్రయ్యాచారి, కంబాల శ్రీనివాస్, నాగేందర్, వెంకటరామయ్య, దామోదర చార్యులు పాడిన కీర్తనలు,పద్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వికాస తరంగిణి మహిళలు శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. గట్టుపై ఉన్న భక్తులకు వైద్య అందించడానికి మబండల వైద్య సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ బాలబాలికలతో ప్రదర్శించిన నృత్యం సభ్యులను విశేషంగా ఆక ట్టుకుంది. సాయంత్రం సదస్యం,నిత్య హోమం, పూర్ణాహుతి వంటి క్రతువులను యాగ్నీకులు నిర్వహించి, ధ్వజస్తంభానికి అలంకరించిన ధ్వజపటాన్ని అవరోహణ చేశారు. అనంతరం పరివార దేవతలైన అష్టదిక్పాలకులకు మౌనబలి నిర్వహించినారు. కార్యకమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, యాగ్నీకులు వేదాంతం మోహనకృష్ణమా చార్యులు, అర్చకులు మురళీకృష్ణమా చార్యులు, స్థానాచార్యులు, మహిళలు, కళాకారులు, దేవాలయ అభివృద్ధి సభ్యులు,దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

## - ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

## - దొంత సత్యం




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య, దొంత సత్యం, అరిగే శంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. షమీం అక్తర్ రిపోర్ట్స్ పత్రులను దగ్ధం చేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 341 ఆర్టికల్ కు విరుద్ధంగా ఎస్సీ వర్గీక రణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య, దొంత సత్యం, అరిగే శంకర్, బొంతల నర్సింగరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్, నిలుగొండ శివ శంకర్, బత్తుల బాబు, కస్తూరి సత్యనారాయణ, ఎడబోయిన రమేష్, భూతం యాదగిరి, ఉద్యోగ సంఘ నాయకుడు గడ్డం యాదగిరి, మాదాసు వినోద్, సంగిశెట్టి స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మంగ ప్రవీణ్

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల్లో గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మంగా ప్రవీణ్ గాంధీ భవన్‌లో అధికారికంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను ప్రజలలోకి తీసుకెళ్తానని, యాదాద్రి భువనగిరి జిల్లాలో యువజన కాంగ్రెసును మరింత బలోపేతం చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడంలో కీలక పాత్ర పోషిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎన్నికలలో గెలిపించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

